# ప్రచారం తర్వాత కాంగ్రెస్ అడ్రస్ గల్లంతే

## కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, నవంబర్ 8: ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ జాతర ఇరవై రోజులు మాత్రమే ఉంటుందని, ఆ తరువాత ప్రజలు తిప్పికొడితే అడ్రస్ లేకుండా పోతుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మం



చిట్లపల్లిలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం

డలంలోని చిట్లపల్లి, ఖాజాఅహ్మద్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయం రావడంతో కాంగ్రెస్ ప్రజల్లోకి వస్తుందని, ఎన్నికల పర్వం ముగిసిందంటే మళ్లీ కనుమరుగవుతుందన్నారు. కాబట్టి ప్రజలు వారి మాటలకు మోసపోకుండా అభివృద్ధిని ఆకాంక్షించే బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు రేవంత్‌రెడ్డిని కొడంగల్ ఆదరించినప్పటికీ నిండా ముంచినట్లు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే కొడంగల్ రూపు రేఖలు మారాయని, కోట్ల నిధులతో కొడంగల్ అభివృద్ధిని సాధించిందన్నారు. రూ.300ల కోట్ల తో రేవంత్‌రెడ్డి పీసీసీ పదవిని కొనుక్కొన్నాడని, ఆ డబ్బులతోనే నియోజకవర్గంలోని నాయకులను కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపించారు. అమ్ముడుపోయే నాయకులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అప్పుడో మాట ఇప్పుడో మాట చెప్పే నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని తెలిపారు. మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో.. నిరంతర విద్యుత్ సరఫరా చేసే బీఆర్‌ఎస్ ప్రభుత్వం కావాలో రైతులు ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. పక్కనే ఉన్న కర్ణాటక ప్రజలను ఒక్కసారి అడిగితే వారి బాధలు తెలుస్తాయని, ఎందుకు కాంగ్రెస్‌ను గెలిపించుకున్నా మని బాధ పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్ మధుసూదన్‌రావు యాదవ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, సర్పంచ్‌లు గుండప్ప, గోవిం ద్, అంజప్పలతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు కాశప్ప, భీములు తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచ్‌కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే

బొంరాస్‌పేట, నవంబర్ 8 : అనారోగ్యంతో మంగళవారం మృతిచెందిన మండలంలోని కాకర్లగండితండా సర్పంచ్ లక్ష్మీబాయి మృతదేహానికి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కోట్ల యాదగిరి, పార్టీ నాయకులు మహేందర్‌రెడ్డి, దేశ్యానాయక్ తదితరులు బుధవారం నివాళి అర్పించారు.

# బీఆర్‌ఎస్ గెలుపు పక్కా


## - పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికల్లో పరిగి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ గెలుపు పక్కా అని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పరిగి మండలం బసిరెడ్డిపల్లి, మాదారం, పేట మాదారం, పోల్కంపల్లి, ఖుదావంద్‌పూర్ తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో బీఆర్‌ఎస్ పాలన అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరేలా సాగిందన్నారు. సంక్షేమ పథకాలలో అవినీతికి, పైరవీలకు తావు లేకుండా అర్హులకు పథకాలు అందాయని చెప్పారు. పేదలకు అండగా నిలవాలనే ఏకైక లక్ష్యంతో పలు పథకాలకు సీఎం కేసీఆర్ రూపకల్పన చేసి అమలు చేస్తున్నారన్నారు. ప్రతి పేదింటికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని, సీఎం కేసీఆర్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. పరిగి నియోజకవర్గంలో గత నాలుగున్నర సంవత్సరాలలో గ్రామాలు అభివృద్ధి చెందాయని, ప్రతి పేద వారికి సంక్షేమ పథకాల ద్వారా సాయం అందిందన్నారు.పోల్కంపల్లి గ్రామంలో వర్షం సైతం లెక్క చేయకుండా గ్రామస్తులు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరణం అరవిందరావు, జడ్పీటీసీ హరిప్రియ, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, మండల రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మేడిద రాజేందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనే యులు, జడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్‌అలీ, సీనియర్ నాయకుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు రాములు, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోల్కంపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

# పల్లెపల్లెనా గులాబీదండు ప్రచారం



చౌడాపూర్ మండలం మందిపల్‌లో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

కులకచర్ల, నవంబర్ 8 : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముజాహిద్‌పూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు రామకృష్ణ, కుస్మసముద్రంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు రాజప్ప, మందిపల్‌లో బీఆర్‌ఎస్ నాయకులు మఠం రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కులకచర్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్యగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**దౌల్తాబాద్:** దౌల్తాబాద్ మండలంలోని గోఖఫస్లవాద్ గ్రామంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గెలుపు కోసం జడ్పీటీసీ కోట్ల మహిపాల్,ఎంపీటీసీ కేశవరెడ్డి బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. **కోస్గి:** ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకుడు వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం కోస్గి మున్సిపల్ పరిధిలోని 15వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ శిరిషతో కలిసి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పట్నం నరేందర్‌రెడ్డిని గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు రాజేశ్, నాయకులు వెంకటనర్సింహులు, నటరాజ్, వెంకటయ్య, శేఖర్, కుమ్మరి వెంకటయ్య తదితరలు పాల్గొన్నారు.

**గండీడ్:** కాంగ్రెస్ ఓటేస్తే ఆగం కాక తప్పదని ఉమ్మడి మండల వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దవార్వల్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. పరిగిలో మరోసారి కొప్పుల మహేశ్‌రెడ్డిని గెలిపించుకునేందుకు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహ్మదాబాద్:** పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కొప్పుల మహేష్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం మం డల పరిధిలోని శేక్‌పల్లి, వెంకట్‌రెడ్డిపల్లి, మొకర్లబాద్, మహ్మదాబాద్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భిక్షపతి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మఖ్బుల్ , నాయకులు రాజేశ్వర్, సాబేర్, రాజు గౌడ్, ఆంజనేయులు గౌడ్, అశోక్‌రెడ్డి, సత్తయ్య, బాల్‌రాజ్, నర్సింహులు, వెంకట్, తిర్మలేశ్, బాలవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.



కోస్గి: 15వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

# నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలి



విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

బొంరాస్‌పేట, నవంబర్ 8 : కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా గురువారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమానికి మండలం నుంచి ప్రజలు, బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని బీఆర్‌ఎస్ బొంరాస్‌పేట, దుద్యాల మండలాల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, చాంద్‌పాషా, మండల ఇన్‌చార్జ్ కరాటే కరాటే రాజు కోరారు. బుధవారం బొంరాస్‌పేటలో వారు విలేకరులతో మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి, అనంతరం నిర్వహించే రోడ్‌షోకు ముఖ్య అతిథిగా ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ హాజరవుతున్నారని వారు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి ప్రజలు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరా రు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, రైతుబంధు మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌దే విజయం

వచ్చే ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీదే విజయమని బొంరాస్‌పేట మండల ఎన్నికల ఇన్‌చార్జ్ కరాటే రాజు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని గిమ్మిక్కులు చేసినా నరేందర్‌రెడ్డి గెలుపును ఆపలేరన్నారు. ఎమ్మెల్యేగా ఐదేళ్లలోఎంతో అభివృద్ధి చేశారని, అభివృద్ధి సంక్షేమ పథకాలే ఆయనను గెలిపిస్తాయన్నారు.

# ఇరు పార్టీలపై కేసు నమోదు..

కొడంగల్, నవంబరు 8: మండంలోని రావులపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి కాంగ్రెస్, బీఆర్‌ఎస్ వర్గీయుల మధ్య జరిగిన ఘర్షణ పై ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాములు తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మోహరింపు, రెండు వర్గాల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నందుకు గాను కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. రావులపల్లి గ్రామంలో నెలకొన్న పరిస్థితులకు గాను గ్రామంలో ప్రత్యేక పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓ హెడ్ కానిస్టేబుల్‌తో పాటు ఇద్దరు పోలీ సులను నియమించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొని ఉందన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పరిగి, నవంబర్ 8: పరిగి మండలం రంగంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 9వ తేదీ గురువారం ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు మరమ్మతులు, లైన్‌వర్క్స్ వల్ల సబ్‌స్టేషన్ పరిధిలోని రంగంపల్లి, ఇబ్రహీంపూర్, గడిసింగాపూర్, షోండేపూర్, సాలిప్పలబాటతండాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ షేక్ ఖాజ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# యూడైస్ త్వరగా పూర్తి చేయాలి

బొంరాస్‌పేట, నవంబర్ 8 : యూడైస్ ప్లస్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల పనులను వెంటనే పూర్తి చేయాలని బొంరాస్‌పేట జీహెచ్‌ఎం హరిలాల్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఆర్‌సి సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థుల ముఖ హాజరు, టీఎల్‌ఎం, సీఎం అల్పాహారం తదితర అంశాల అమలు గురించి చర్చించారు. కాగా జీహెచ్‌ఎంల బదిలీలలో భాగంగా ఇటీవల బొంరాస్‌పేట ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చిన జీహెచ్‌ఎం హరిలాల్‌ను పాఠశాలల హెచ్‌ఎంలు శ్రీహరిరెడ్డి, బాకారం చంద్రశేఖర్, అనిల్ కుమార్, వెంకటేశ్, గోపాల్ తదితరులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



జీహెచ్‌ఎంను సన్మానిస్తున్న హెచ్‌ఎంలు